




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 366 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ సోమవారం ఆగస్టు 04 2025


## ఆ డబ్బు లెక్కలు చూసింది

# జగన్ అనుచరుడే!

-జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ సానుభూతి డ్రామా అంటూ ఫైర్

-మద్యం కుంభకోణం డబ్బు బయటపడుతోందని సత్యకుమార్ వ్యాఖ్యలు

-డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా? అని ప్రశ్న

ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉందని భావిస్తున్న డబ్బు లెక్కిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. తిరుపతిలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన డబ్బు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతోందని, ఆ కుంభకోణం ఆర్థిక లావాదేవీలన్నీ పర్యవేక్షించింది మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుచరుడేనని ఆరోపణలు చేశారు. "ఆ డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, "గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మద్యం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చి, వేల కోట్లు కొల్లగొట్టింది. ఆ అవినీతి సొమ్ము ఇప్పుడు వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఒక్కరే. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. త్వరలోనే అసలు దోషులెవరో ప్రజల ముందు నిలబెడతాం. కానీ, ఏ పాపం ఎరగనట్టు, తమకు ఏమీ సంబంధం లేనట్టు వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారు" అని ఎద్దేవా చేశారు.జగన్ కు జైలు భయం పట్టుకుందని, అందుకే ప్రజల సానుభూతి పొందేందుకు కొత్త డ్రామాలకు తెరలేపారని మంత్రి ధ్వజమెత్తారు. "తనపై తానే దాడులు



చేయించుకోవడం, ఇప్పుడు పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం వంటి చర్యలన్నీ ఆ భయంలోంచి పుట్టినవే. రాబోయే రోజుల్లో తన అవినీతి బాగోతాలు బయటపడి మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న లొల్లి...

### కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు.

ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు.

తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం



దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**

కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఎల్వీ సుబ్రహ్మణ్యం ఏఐపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం బాధాకరం:

### - టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రతిష్ఠాత్మకంగా తీసుకురానున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై టీటీడీ మాజీ ఈఓ, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం తన అభిప్రాయాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. కేవలం కొన్ని గంటల్లోనే శ్రీవారి దర్శనం కుదరని పని అని, ఏఐ సాయంతో ఒక గంటలోనే స్వామి దర్శనం చేయించాలన్న ఆలోచనను టీటీడీ విరమించుకోవాలని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలపై టీటీడీ ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రంగా స్పందించారు. టీటీడీ ఈఓగా పనిచేసిన అనుభవం ఉన్న సీనియర్ అధికారి ఏఐ టెక్నాలజీపై సరైన అవగాహన లేకుండా ఇలా మాట్లాడటం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.

సామాన్య భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్సులో గంటల తరబడి వేచి ఉండకుండా, కేవలం రెండు గంటలలోపే శ్రీవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో టీటీడీ పాలకమండలి ముందుకు సాగుతోందని నాయుడు వివరించారు. ఇందుకోసం గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల సహకారంతో అత్యాధునిక ఏఐ టెక్నాలజీని ఉచితంగానే వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. దాతల సహాయంతో చేస్తున్న ఈ బృహత్కార్యాన్ని వృథా అంటూ విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.ప్రస్తుతం భక్తులను గంటలు, ఒక్కోసారి రోజుల తరబడి కంపార్ట్‌మెంట్లలో, షెడ్లలో ఉంచి ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతేనా అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. భక్తుల కష్టాలను దూరం చేయాలన్న సదుద్దేశంతోనే ఏఐ టెక్నాలజీని తీసుకురావాలని నిర్ణయించామన్నారు. ప్రపంచమంతా టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు, టీటీడీ కూడా దానిని అందిపుచ్చుకోవడంలో ఎలాంటి తప్పులేదని ఆయన అభిప్రాయపడ్డారు.భక్తులలో అనవసర గందరగోళం సృష్టించేలా ఏఐ టెక్నాలజీకి స్వస్తి పలకాలని సుబ్రహ్మణ్యం చేసిన సూచన ఎంతమాత్రం సరికాదని నాయుడు అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నట్లు బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

## బనకచర్లను అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళతాం

-గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామన్న తెలంగాణ

-ఇది విభజన చట్టానికి విరుద్ధమంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

-రాయలసీమకు నీటి తరలింపును సహించేది లేదని స్పష్టీకరణ

-అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని వెల్లడి

-గోదావరిపై కొత్త ప్రాజెక్టులతో హక్కులు కాపాడుకుంటామని హామీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుని తీరుతామని, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా వెళతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గంలో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు ఉద్దేశించిన బనకచర్ల ప్రాజెక్టును తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దీనిని నిలువరించేందుకు అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఈ విషయంపై చర్చించామని, అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని తేల్చిచెప్పారు.

తెలంగాణ జల హక్కులను కాపాడటంలో



తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి నదిపై ఇచ్చంపల్లితో పాటు ఇతర కొత్త ప్రాజెక్టులను నిర్మించి, గోదావరి బేసిన్‌లోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళితే, దానిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో ఈ నెల 30న ప్రజాభవన్‌లో ఒక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## రష్యాలో ప్రకృతి ప్రకోపం... బద్దలైన అగ్నిపర్వతం...

# మరోసారి భూకంపం

రష్యాలో ప్రకృతి ప్రకోపం కొనసాగుతోంది. ఒకవైపు భారీ భూకంపం, మరోవైపు అగ్నిపర్వతాల విస్ఫోటనంతో అట్టుడుకుతోంది. ఆదివారం కురిల్ దీవుల్లో శక్తివంతమైన భూకంపం సంభవించగా, సమీపంలోని కమ్చట్కా ద్వీపకల్పంలో అగ్నిపర్వతాలు లావాను వెదజల్లుతున్నాయి. ఈ వరుస విపత్తులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

వివరాల్లోకి వెళితే, రష్యాలోని కురిల్ దీవులలో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.0గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్), జపాన్ వాతావరణ శాఖ ధృవీకరించాయి. భూకంపం ధాటికి భవనాలు తీవ్రంగా కంపించడంతో, ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. దీని తీవ్రత దృష్ట్యా రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ కొన్ని ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను జారీ చేసింది. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు.

ఇదిలా ఉండగా, కమ్చట్కా ద్వీపకల్పంలో శనివారం అర్ధరాత్రి అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి. దాదాపు 600 సంవత్సరాలుగా నిద్రాణంగా ఉన్న క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందింది. ఈ విస్ఫోటనంతో సుమారు 6,000 మీటర్ల ఎత్తు వరకు బూడిద ఎగసిపడినట్లు రష్యా అధికారులు తెలిపారు. దీనితో పాటు, అత్యంత చురుగ్గా ఉండే క్ల్యుచెవ్స్కీ అగ్నిపర్వతం కూడా బద్దలైనట్లు స్థానిక మీడియా పేర్కొంది.

ఇటీవల ఇదే ప్రాంతంలో 8.8 తీవ్రతతో భారీ



భూకంపం సంభవించిన నేపథ్యంలో తాజా ప్రకంపనలు చోటుచేసుకోవడం గమనార్హం. గత భూకంపం ప్రభావంతోనే తాజా ప్రకంపనలు సంభవించి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

బాపట్ల జిల్లాలోని బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్వారీలో పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా రాళ్లు కూలిపడటంతో ఈ విషాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు



# ముగిసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ( ACA)ఎన్నికల నామినేషన్ల ఘట్టం

**ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తరుపున నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ కె.గోవింద రెడ్డి**




అక్షర విజేత మంగళగిరి:

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025%-%2028 కాలానికి జరుగనున్న ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 16వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో నామినేషన్లు దాఖలు చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పదవికి ప్రస్తుత ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ తరుపున కర్నూల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ .కె.గోవిందరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ కి సమర్పించారు. ఏసీఏ అధ్యక్షుడు పదవికి కేశినేని శివనాథ్ , వైస్ ప్రెసిడెంట్ పదవికి బండారు నరసింహారావు, సెక్రటరీ పదవికి సానా సతీష్ బాబు, ట్రెజరర్ పదవికి దండమూడి శ్రీనివాస్ , కౌన్సిలర్ పదవికి దండు గౌర్ విష్ణు తేజ్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేయగా, జాయింట్ సెక్రటరీ పదవికి బి. విజయ్ కుమార్, బి. శ్రీనివాసరాజు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నామినేషన్స్ ఉపసంహరణ కి ఆగస్టు 11 వ తేదీ తుది గడువుగా నిర్ణయించారు. ఎన్నికల ఫలితాలు ఆగస్టు 16వ తేదీ వెలువడతాయి.

## .మాదిగ విద్యార్థుల విద్యా హక్కు చట్టాన్ని కాపాడాలి.

# బాలల హక్కులను పరి రక్షించాలి.

గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ స్కూల్ ను మంజూరు చేయాలి...
ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , విద్యావేత్త

- న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్



అక్షర విజేత చిలువూరు (గ్రామం దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్) మాదిగ పల్లె కు ప్రభుత్వ (ప్రాథమిక పాఠశాల ఆంగ్ల మాధ్యమం) మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , విద్యావేత్త న్యాయవాది ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శతాబ్దం పైబడి బాలలకు విద్యా బుద్ధులు నేర్పిన %=జవీ% ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరం మూసివేయడం వలన పేద విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం ప్రశ్నార్థకం అయ్యిందని దూర ప్రాంతాలలోని పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలంటే తలిదండ్రులు అనేక వ్యయ ప్రయాసలకు ఇబ్బందులకు గురగుచున్నారని దానికి తోడు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం లో విద్యా నేర్పించాలంటే ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో వేళల్లో ఫీజులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులకు గురగుచున్నారని నాగరాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. 1500 పైబడి ఓటింగ్, సుమారు 3 వేల జనాభా కలిగిన మాదిగ పల్లెలోని వందల మంది పిల్లలకు/ బాలలకు ప్రాథమిక విద్యను అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానికి ఉందని నాగరాజు మాదిగ గుర్తు చేశారు. వందల మంది విద్యార్థుల / బాలల విద్యాహక్కుల %డ% బలాల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు ప్రభుత్వం పాల్పడటం దారుణమన్నారు. బాధ్యతా రాహిత్యం గా ప్రవర్తిస్తూ విద్యార్థుల బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న సంబంధిత అధికారులపై ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టుకు, ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ సమితికి , ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కు %డ% ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్టు నాగ రాజు మాదిగ హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి మాదిగ పల్లెకు సమకాలీన %డ% ఆధునిక సామాజిక అవసరాల మేరకు గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ స్కూల్ ను మంజూరు చేయుట ద్వారా వందల మంది మాదిగ విద్యార్థుల బాలల విద్యా హక్కులను కాపాడి పరి రక్షించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని నాగరాజు మాదిగ మాదిగ విజ్ఞప్తి చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో అభ్యాస ఫౌండేషన్ చైర్మన్ చిలువూరు ప్రసాద్ ,రామగిరి రాజు, మల్లవరపు డేవిడ్ , గోసపాత ఆదిత్య, పౌలు సాగర్ మాదిగ విద్యార్థులు బాలలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు జూదరుల అరెస్ట్

**-రూ.20,720 నగదు స్వాధీనం**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**-రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరిక**




అక్షర విజేత మంగళగిరి:

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని లోని శివారు ప్రాంతంలో ఒక రేకుల షెడ్ లో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను మంగళగిరి రూరల్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.20,720 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ... పేకాటలో పట్టుబడిన ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు, ఇతర జూదాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పీఎస్ఐ సత్యనారాయణ, హెచ్ సీలు శ్యామ్, రామలింగేశ్వరరావు, మణి కుమార్, పీసీలు రాము, రవి
దాడుల్లో పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన పాలరేవుగడ్డ.




అక్షరవిజేత, రామకుప్పం:

కుప్పం నియోజకవర్గం లోనే అత్యంత మహిమాన్విత సుబ్రమణ్య క్షేత్రాల్లో ఒకటైన రామకుప్పం మండల%శీ% బల్ల పంచాయితీ పాల రేవు గడ్డ వద్ద నెలకొని ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం ఆదివారం నాడు తమిళ శ్రేష్ట మాసం ఆడి పది నెట్టు పురస్కరించుకుని వేలాదిమంది భక్తులతో ఆలయ ఆవరణం పరిసర ప్రాంతాలు భక్తజన సందర్భంగా మారింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు వివిధ విన్యాసాల తో కూడిన కావళ్ళు, వీపు తేరూ,జెసిబి క్రైన్ లతో కూడిన కావులను లాగుకుంటూ వచ్చి తమ మొక్కుబడులను స్వామివారికి చెల్లించుకున్నారు. గత మూడు రోజుల క్రితం స్థానికంగా ఉన్న పాలరేవుగడ్డ బాలమురుగన్ దేవాలయం నిర్మించి 45 సంవత్సరాలు కావడంతో ఆలయ కమిటీ మరియు భక్తాదుల సహాయ సహకారాలతో దేవాలయ కుంభాభిషేకం కార్యక్రమం శ్రీ వల్లి దేవసేన సమేత నూతన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించి బాలమురుగన్ దేవాలయాన్ని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంగా వేద పురోహితులు నామకరణం చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని పురస్కరించుకుని కుప్పం ఆర్టీసీ డిపో వారు వివిధ ప్రాంతాల నుండి దేవాలయం వద్దకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించారు. ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కుప్పం డీఎస్పీ పార్థసారథి ఆదేశాల మేరకు కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ నేతృత్వంలో రామకుప్పం ఎస్సై వెంకట్ మోహన్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## నూతన వధూవరులు స్వాతి - వీరయ్య లను ఆశీర్వదించి, నమాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని, నన్నపనేని చౌదరయ్య కళ్యాణమండపం నందు జరుగుచున్న పురుషోత్తమపట్నం ప్రాంతానికి చెందిన తోట శివ కోటేశ్వరరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులు స్వాతి - వీరయ్య లను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు జవ్వాజి మదన్ బండారుపల్లి సత్యం గట్టినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు...



**అఖికాఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.**



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణ ప్రముఖ నాయకులు ఏ వి ఎంసుభాని కుమారుడు ఆషిక్ కుమారుడి అఖికా వేడుకలో పాల్గొని ఆ చిరంజీవిని ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.. ఈ వేడుకలో వారితో లిసాతులూరు కోటి పఠాన్ నజీర్ ఖాన్ , కొప్పుల దినకర్ తదితరులున్నారు.

## నూతన వధువు నాగజ్యోతి ని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు




అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని, యమ్ వి నారాయణపురం ( %=ుజ% కాలనీ) కి చెందిన తాళ్లూరి ఆంజనేయులు గారి కుమార్తె వివాహం నేడు రాత్రి ద్వారకాతిరుమలలో జరుగనుండగా ఈరోజు వారింట్లో ఏర్పాటుచేసుకున్న వేడుకలో పాల్గొని నూతన వధువు నాగజ్యోతి ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు జవ్వాజి మదన్ , బండారుపల్లి సత్యం , గట్టినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## క్వారీ ఘటనలో ఆరుగురు కూలీలు మృతి చెందడం బాధాకరం : ప్రత్తిపాటి



అక్షర విజేత బాపట్ల ,బల్లికురవ

“ బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనలో ఆరుగురు కూలీలు మృతిచెందడం బాధాకరం. గ్రావెల్ క్వారీలో మట్టిచరియలు విరిగిపడి అక్కడ పనిచేసే కూలీలు దుర్మరణం చెందారన్న వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుల కుటుంబాలను క్వారీ యాజమాన్యం తగిన విధంగా ఆదుకోవాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యచికిత్స అందించాలి. పొట్టకూటికోసం ఒడిశా నుంచి వచ్చిన వారు, ఇక్కడ పనిచేస్తూ మరణించడం నిజంగా విచారించాల్సిన విషయం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్వారీ యాజమాన్యం భవిష్యత్ లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# బహిరంగ మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు

**మద్యం మత్తులో రోడ్ల వెంబడి వెళ్లే వారితో దురుసుగా ప్రవర్తిస్తున్న, ఘర్షణలు పడుతున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్న గ్రామీణ ఎస్ఐ వెంకట్**

**బహిరంగ మద్యపానం సేవించి, రైతులకు, పాదాచారులకు ఇబ్బంది కలిగే విధంగా మద్యం సీసాలను పగలగొట్టి అసౌకర్యం కలిగించరాదు**

**మద్య మత్తులో యువత తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దు-మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

అక్షర విజేత మంగళగిరి:

బహిరంగ మద్యపానం సేవిస్తూ రోడ్ల వెంబడి వెళ్లే వారి పట్ల దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ సూచనలతో గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆదివారం మంగళగిరి నగర పరిధిలోని ఎన్నారై వెనుక గల చెట్లపొదల్లో బహిరంగ మద్యపానం సేవిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా బహిరంగ మద్యపానం సేవిస్తున్న యువకులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. బహిరంగ మద్యపానం సేవిస్తూ రోడ్ల వెంబడి వెళ్లే వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, మద్యం మత్తులో ఘర్షణ పడుతున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయటమైనదని వారిని న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ వెంకట్ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి రోడ్ల పైన రహదారుల పైన పొలాలలో సీసాలు పగలగొట్టి రైతులకు పాదాచారులకు, అసౌకర్యం ఇబ్బంది కలిగించరాదని అలా కలిగించిన ఎడల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ బహిరంగ మద్యం బాబులను హెచ్చరించారు. బహిరంగ మద్యపానం సేవిస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు మద్యం సేవించడంతోనే నేరాలు మొదలవుతాయని కావున మద్యపానానికి దూరంగా ఉండాలని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ సూచించారు



# జాతీయ రహదారి 167 (A) విస్తరణతో నియోజకవర్గ ప్రగతి పుంజుకుంటుంది : ప్రత్తిపాటి

- ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి గడ్కరీ సమక్షంలో రూ.5వేలకోట్లతో చేపట్టిన పలు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమం
- కేంద్రప్రభుత్వ సహకారంతో కూటమిప్రభుత్వం నిర్మించనున్న పలు జాతీయ రహదారుల ప్రత్యేక సమీక్ష సమావేశంలో కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎంపీలతో కలిసి వేదిక పంచుకున్న ప్రత్తిపాటి
- చిలకలూరిపేట %-% నకరికల్లు జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభంపై నియోజకవర్గ ప్రజల తరుపున సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి










అక్షర విజేత చిలకలూరిపేట,నకరికల్లు
కేంద్రప్రభుత్వం జాతీయ రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం నిజంగా రాష్ట్ర ప్రగతికి ఎంతో కీలకమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని సీ.కే కన్వెన్షన్ లో జరిగిన జాతీయ రహదారుల ప్రత్యేక సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. రాష్ట్రంలోని 29 జాతీయ రహదారుల నిర్మాణ.. విస్తరణపనుల్ని కేంద్రమంత్రి గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రారంభించడంపై ప్రత్తిపాటి సంతోషం వ్యక్తంచేశారు. జాతీయ రహదారి 167 (%ూ%) చిలకలూరిపేట నుంచి నకరికల్లు వరకు ఉన్న రోడ్డు నాలుగువరసల విస్తరణ పనులకు గడ్కరీ, చంద్రబాబు వేదికపై నుంచే వర్చువల్ విధానంలో శంఖుస్థాపన చేశారని ప్రత్తిపాటి చెప్పారు. మొత్తం 38 కిలోమీటర్లు విస్తరించనున్న రహదారి పనులకు రూ.787కోట్లు ఖర్చుచేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈ రహధారి విస్తరణ పనులు పూర్తయితే, నియోజకవర్గ ప్రగతి పుంజుకుంటుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి నిజాంపట్నం పో ర్టుకు రాకపోకలు పెరుగుతాయని, తద్వారా పర్యాటకాభివృద్ధికి కూడా అవకాశాలు మెరుగుపడతాయని ప్రత్తిపాటి తెలిపారు.
అన్నదాతా సుఖీభవ నిధుల విడుదలపై ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశాను
రైతుల సమస్యలు గుర్తించి, వారికష్టాన్ని తన కష్టంగా భావించే నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని, ఆయన నేడు విడుదలచేసిన అన్నదాతాసుఖీభవ సాయంపై ముఖ్యమంత్రికి నియోజకవర్గ రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. వేదికపైన ముఖ్యమంత్రితో కరచాలనం చేసినప్రత్తిపాటి.. నిధుల విడుదలపై రైతాంగం అభిప్రాయాలను తెలియచేశారు. హెచ్ డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు సకాలంలో ప్రారంభించడం ద్వారా నియోజకవర్గంలోని వేలమంది రైతులకు ఎంతో మేలు కలిగిందని ప్రత్తిపాటి .... ముఖ్యమంత్రికి తెలియచేశారు. రైతులకు మన ప్రభుత్వంలో ఏ కష్టం రాకూడదని, అందుకోసం ఏం చేయడానికైనా మనం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎంపీ పురంధేశ్వరి, మంత్రులు సత్యప్రసాద్, జనార్ధన్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక అధికారులు పాల్గొన్నారు




# నిస్వార్ధ నాయకుడికి ఘనమైన నివాళి

అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : బద్వేల్ పట్టణంలోని స్థానిక జే వి భవనం సిపిఐ పార్టీ కార్యాలయంలో బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కడప తొలి ఎంపి నాలుగు సార్లు కడప ఎంపీగా, ఒకసారి పట్టబద్రుల ఎమ్మెల్సీగా, కడప ఎయిర్ పోర్ట్, ఆకాశవాణి, మైలవరం డ్యాం, జిల్లా కేంద్ర గ్రంధాలయం, ఎర్రగుంట్ల సిమెంట్ కర్మాగారాల, స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి 39 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ గారు మాట్లాడుతూ..ప్రజలే ధ్యాసగా అభివృద్దే శ్వాసగా నమ్ముకున్న సిద్ధాంతాలతో కడవరకు ఆదర్శ కమ్యూనిస్టుగా శ్రమజీవులు అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహా మనిషి, ప్రజా గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు ప్రజాసేవకై తపించిన హృదయం ప్రజోద్యమాల్లో ప్రజ్వరిల్లిన తేజం మహెూన్నత వ్యక్తిత్వ శిఖరం కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకునిగా ప్రజాభిమానం చూరగొని ప్రజాసేవే జీవిత లక్ష్యంగా 600 ఎకరాల సొంత భూమిని పేద ప్రజలకు పంచి ప్రజాపక్షపాతిగా పేరుగాంచిన ఈశ్వర్ రెడ్డి పేరును గండికోట రిజర్వాయర్ కు అప్పటికి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెట్టడం జరిగింది జీతాన్ని సైతం పార్టీ అభివృద్ధికి అందించిన త్యాగశీలి జీవితం నేటి రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శమని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ.పివి రమణ. పెంచలయ్య నాగేష్. పట్టణ నాయకులు నాగరాజు మునిరత్నం నాగసుబ్బయ్య మహిళా సంఘం నాయకులు సలోని తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు నాగజ్యోతి ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణం యమ్ వి నారాయణపురం ( RTC కాలనీ) వాస్తవ్యులు తాళ్లూరి ఆంజనేయులు కుమార్తె వివాహం రేపు ఉదయం ద్వారకాతిరుమలలో జరుగనుండగా ఈరోజు వారింట్లో జరుగుతున్న వేడుకలో పాల్గొని నూతన వధువు నాగజ్యోతి ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

# సుప్రీంకోర్టు తీర్పుతో వేడెక్కిన తెలంగాణా రాజకీయాలు

## (సి. హెచ్. ప్రతాప్)

తెలంగాణ రాజకీయాల్లో సుప్రీంకోర్టు జారీ చేసిన తాజా ఆదేశాలు, "అనర్హత చట్టం"పై మరోసారి దృష్టిని కేంద్రీకరించాయి. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నేపథ్యంలో, స్పీకర్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్పీకర్ నిర్ణయాన్ని నిర్దిష్ట గడువులో ఇవ్వాలని సూచించింది. ఈ తీర్పు, ప్రజాస్వామ్య నైతికతను పునరుద్ధరించేందుకు ఒక అవకాశంగా భావించబడుతోంది. ఈ తీర్పుతో మరొకసారి తెలంగాణా రాజకీయాలు వేడెక్కాయి.

1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన "అనర్హత చట్టం" ప్రకారం, ఒక ప్రజాప్రతినిధి తన పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేసినా లేదా వేరే పార్టీలోకి మారినా, అతనిని అనర్హుడిగా ప్రకటించవచ్చు. ఈ ప్రక్రియకు స్పీకర్ లేదా సభాపతే నిర్ణయాధికారి. కానీ గతంలో అనేక సందర్భాల్లో స్పీకర్ నిర్ణయాలు ఆలస్యం కావడం, పార్టీ అవసరాలకు అనుగుణంగా పాక్షికంగా వ్యవహరించడం వంటివి చట్టం ప్రభావాన్ని దెబ్బతీశాయి.

ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత స్పీకర్ ముందున్న బాధ్యత స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్‌లోకి చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనర్హులుగా ప్రకటించబడితే, అనివార్యంగా ఉప ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. దీన్ని బీజేపీ ఒక అవకాశంగా చూడుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో తన రాజకీయ ప్రాతినిధ్యాన్ని విస్తరించాలనే ప్రయత్నంలో ఉన్న బీజేపీ, ఈ ఉప ఎన్నికల్లో పటిష్ఠంగా పోటీచేసి శక్తి ప్రదర్శన చేయాలనే ఆలోచనలో ఉంది.

ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ కూడా న్యాయపరమైన వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఎర్రవెల్లి నివాసంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్సీలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని చర్చించినట్లు సమాచారం. కేసీఆర్ లీగల్ సెల్ సభ్యులను చట్టపరమైన నిబంధనలను విశ్లేషించి, చర్యలు తీసుకునే అవకాశాలపై అధ్యయనం చేయమని ఆదేశించినట్లు తెలిసింది.

బీఆర్ఎస్ నేతలు ప్రత్యేకంగా చెబుతున్న అంశం ఏమిటంటేఒకవేళ ఎవరైనా బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన వ్యక్తులు పార్టీని వదిలి వేరే పార్టీకి మద్దతు ఇస్తే, వాళ్లపై టెంత్ షెడ్యూల్ ప్రకారం అనర్హత వర్తించాలి. ఇది కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమే కాదు, ఎమ్మెల్సీలకు కూడా వర్తించాలన్నది వారి వాదన. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు 22 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. వీరిలో ఒకరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి, 12 మంది స్థానిక సంస్థల కోటా నుంచి, 8 మంది ఎమ్మెల్యే కోటా నుంచి, ఇద్దరు గవర్నర్ నామినేషన్ ద్వారా ఉన్నారు. వీరిలో యెగ్గె మల్లేశం పదవీకాలం ఈ సంవత్సరం మార్చిలో ముగిసింది. మిగిలిన వారిలో నలుగురు కాంగ్రెస్ వైపు జారారు.

ఇంతటితో కాక, కాంగ్రెస్ కూడా తాజా పరిణామాలతో కొంత వెనుకబడిన స్థితిలో కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పటికీ జంప్ జిలానీల రూపంలో ఎదురవుతున్న ఛాలెంజ్‌ను అధిగమించడంలో తడబడుతోంది. బీజేపీ అయితే తన శక్తిని మరింత పెంచుకునే అవకాశంగా ఈ పరిణామాలను చూస్తోంది.

ఈనెలలో స్పీకర్ 6 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తే, తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ బలంలో తక్షణమే మార్పు కలుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్‌కి మొత్తం 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 6 మంది అసలు బీఆర్ఎస్ తరపున గెలిచి అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. వీరు అనర్హులైతే, కాంగ్రెస్ బలం 58కి తగ్గుతుంది. అయితే, అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 119 అయినా, 6




మంది అనర్హత వలన ఖాళీ అయ్యే సీట్లు గణనలో లేకపోతే, సభ బలం 113కి పరిమితం అవుతుంది. ఆపై సాధారణ మెజారిటీకి అవసరమయ్యే సంఖ్య 57 మాత్రమే. అందువల్ల కాంగ్రెస్ పార్టీకి సభ్యుల సంఖ్య 58గా కొనసాగితే, తక్కువ మెజారిటీ అయినా, అధికారంలో నిలబడగలదు. కాబట్టి ఈ అనర్హతలు తక్షణ రాజకీయ సమీకరణాలను పూర్తిగా తారుమారు చేయకపోయినా, వచ్చే ఉప ఎన్నికల దశలో అన్ని పార్టీలకు ఇది కీలకమైన పరిణామంగా మారనుంది. ఇది పూర్తిగా చూస్తే, సుప్రీంకోర్టు తీర్పు స్పీకర్ బాధ్యతను స్పష్టంగా గుర్తుచేస్తోంది. కానీ దీని వాస్తవిక ప్రభావం ఎంతవరకు రాజకీయ వ్యవస్థను శుద్ధి చేస్తుందన్నది ప్రశ్నగా మిగిలే అవకాశం ఉంది. అనర్హత చట్టాన్ని నైతిక పునాది మీద ఉపయోగిస్తే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ఇది కూడా రాజకీయ లబ్ధికోసం వక్రీకరించబడే మరో సాధనమే అవుతుంది.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి....





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రకృతి ప్రేమికుడు ఏలేటి పెదబాబు అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, లక్ష్మీదేవి పేట గ్రామంలో ఏలేటి పెద్దబాబు తన నాన్నమ్మ అయినటువంటి నారాయణమ్మ జ్ఞాపకార్థం ఈరోజు సుమారు వెయ్యి మెక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలుషితం అవుతున్న ఈ రోజులలో ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుంటే ఆరోగ్యకరమైన ఆక్సిజన్ వృద్ధి చెంది మానవుల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ గృహాలలో జరిగే శుభ అశుభ కార్యములకు గిఫ్టులు, స్టీల్ పాత్రలు తోపాటు మొక్కలు పంపిణీ చేసినట్లయితే పర్యావరణాన్ని కాపాడుకున్నవారమవుతామని బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కుప్పరాల నర్సింగరావు, నెమ్మాది ఆనంద్ కుమార్, కొండ్రు పెదబాబులు, గరిసింగు ప్రసాద్, చిట్టమూరి అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కింద 36,368 మంది రైతులకు 23.97 కోట్ల పంపిణీ.

కుప్పం,ఆగస్టు 03 అన్నదాత సుఖీభవ పథకం కింద కుప్పం నియోజకవర్గంలో36,368 మంది రైతులకు 23. 9.7 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. శనివారం కుప్పంలో జరిగిన కార్యక్రమంలో కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామ కుప్పం మండలాలకు చెందిన రైతులకు ఏడు వేల రూపాయలు వంతున పంపిణీ చేశారు. కుప్పం మండలంలో12,836 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద6.418 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ కింద 8,648 మంది రైతులకు1,7296 కోట్లు మొత్తం కలిపి 8,1476 కోట్లు పంపిణీ చేశారు. అలాగే గుడిపల్లి మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 6,533 మంది రైతులకు 3,2665కోట్లు, పీఎం కిసాన్ కింద 5500 మంది రైతులకు1.1కోట్లు మొత్తం4,3665 కోట్లుపంపిణీ చేశారు. శాంతిపురం మండలంలో 9,016 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద4,508కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద7,570 రైతులకు1,154 కోట్లు మొత్తం కలిపి 6,022 కోట్లు పంపిణీ చేశారు. రామకుప్పం మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద7,983 మంది రైతులకు 3,9915 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద 7,215 మంది రైతులకు1,514 కోట్లు మొత్తం కలిపి5,4345 కోట్లు పంపిణీ చేశారు. మొత్తం మీద కుప్పం




నియోజకవర్గ వ్యాప్తంగా 36,368 మంది రైతులకు18,184 కోట్లు అన్నదాత సుఖీభవ కింద పంపిణీ చేశారు. అలాగే ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద 28,933 మంది రైతులకు 5,7866 కోట్లు వంతున మొత్తం 23,9706 కోట్ల రూపాయలు రైతులకు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, కడా సలహా మండలి సభ్యులు ఎస్. రాజకుమార్, నాలుగు మండలాలు, మున్సిపల్ పరిధిలోని టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పంపిణీ చేశారు.

# గుర్రం బ్రహ్మయ్య ఉద్యోగవిరమణసభకు హాజరైన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత గుంటూరు
గుంటూరు పట్టణం, మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నందు గల వి ఏ ఆర్ గార్డెన్స్ నందు రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ ( %జ జు% ) గుర్రం బ్రహ్మయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన వీడ్కోలు సభకు హాజరై, వారిని సన్మానించిన మాజీ విరమణ, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గుర్రం బ్రహ్మయ్య 39సంవత్సరాలుగా పంచాయతీ ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో సమర్ధవంతంగా పనిచేసిన వ్యక్తి అని, అందరితో కలిసిపోయే మంచి వ్యక్తి అని, 39సంవత్సరాలుగా తన సేవల్ని ప్రజలకి, రాష్ట్రానికి అందించి పదవి విరమణ చేస్తున్న బ్రహ్మయ్య కి శుభాకాంక్షలు తెలిపారు...



# చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే వైసీపీ అడ్రస్సే ఉండదు :  ప్రత్తిపాటి

- ఇంతకుముందున్న చంద్రబాబు కాదని వైసీపీ వారు గ్రహించాలి : ప్రత్తిపాటి.
- ప్రజల్ని ఇబ్బంది పెడతాం...రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటామంటే చూస్తూ ఊరుకోవాలా :ప్రత్తిపాటి
- జగన్ హాయాంలో రాష్ట్రంలో పరిశ్రమలు లేవు..యువతకు ఉద్యోగాలు లేవు : ప్రత్తిపాటి
- వైసీపీ అభిమానులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలి : ప్రత్తిపాటి
- గణపవరం, కొమరవెల్లిపాడు సొసైటీ ఛైర్మన్ల ప్రమాణస్వీకారంలో ప్రత్తిపాటి.















అక్షర విజేత గణపవరం

గత పాలకులు చేతగాని నిర్ణయాలతో గ్రామాలను అభివృద్ధికి దూరంచేశారని, అలాంటి వారిని ఊళ్లలోకి రాకుండా ప్రజలు తరిమికొట్టాలని, సిగ్గులేకుండా ఇంకా ప్రజల ముందుకు వచ్చి తామేదో చేసినట్టు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిలకలూరిపేట మండలం గణపవరం, కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థ సొసైటీల నూతన ఛైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గణపవరం సొసైటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పెంట్యాల శేషయ్యను, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కోడె హనుమంతురావులను ప్రత్యేకంగా అభినందించి ప్రత్తిపాటి సన్మానించారు.  అనంతరం బహిరంగ సభలో గ్రామస్తులు.. సొసైటీ కార్యవర్గ సభ్యులు, రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**వైసీపీనేతలు బ్యాంకుల్ని కూడా మోసగించి ప్రజలసొమ్ము కాజేశారు**

గత ఐదేళ్లు వైసీపీ నేతలు ప్రజలకు ఉపయోగపడే బ్యాంకుల్ని కూడా మోసగించి, ప్రజల సొమ్ము కాజేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ చేసిన తప్పులు, మోసాలు.. ఆయన పార్టీ నేతల దుర్మార్గాల వల్ల జరిగిన నష్టం ప్రజలు తెలుసుకోవాలన్నారు.

ప్రైవేట్ బ్యాంకులు బయట సంస్థలని... కోఆపరేటివ్ బ్యాంకులు సొంతింటి లాంటివని .. అలాంటి సహకార సొసైటీల సేవల్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కొమరవల్లిపాడు సొసైటీలో 29వేలకు పైగా సభ్యులున్నారని, 7కోట్లకు పైగా పంటరుణాలు మంజూరుచేశారని, ర.12కోట్లవరకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నూతన బ్యాంక్ భవనం నిర్మించేవరకు, ప్రస్తుతం ఉన్న అద్దెభవనాన్నే సొసైటీ కార్యవర్గం వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గతంలో ఉన్న చంద్రబాబుకాదని, వైసీపీ నేతలు గ్రహించాలి**

జగన్ అరాచకాలను, కుట్ర రాజకీయాలను సహించే స్థితిలో కూటమిప్రభుత్వం లేదన్న ప్రత్తిపాటి. చంద్రబాబు వైసీపీదుర్మార్గాలను ఉపేక్షించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. వైసీపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులు ఇప్పటికీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి మందబుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న నాయకుడు కాదని, వైసీపీ వారిని ఎక్కడపెట్టాలో ఆయనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2024లో నూతన చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నారని, ఆయన తలుచుకుంటే వైసీపీ అడ్రస్సే గల్లంతు అవుతుందన్నారు. సూపర్ 6 పథకాలు అమలైతేనే వైసీపీ కనుమరుగు అవుంతుందన్నారు.

**తమ బిడ్డల భవిష్యత్ కోసం వైసీపీ సానుభూతిపరులు చంద్రబాబు నాయకత్వాన్నే బలపరచాలి**

వైసీపీ నేతలు తమ స్వార్థం కోసం.. అధికారం కోసం కొన్ని గ్రామాల్ని గతంలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, దాంతో ఆయా గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రత్తిపాటి చెప్పారు. అటు మున్సిపల్ నిధులు లేక, ఇటు పంచాయతీ నిధులు రాక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల బాగోగులు, వారి సమస్యలు పట్టించుకోని వారిని ప్రజలు ఇంకా ఆదరించడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు. గణపవరంలో ప్రతినెలా కోటిరూపాయలు వరకు పింఛన్లే అందిస్తున్నామన్నారు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం సాయం ఎంతోమందికి అందిందన్నారు. ప్రభుత్వ పథకాలు అనుభవించేవారంతా పార్టీలకు అతీతంగా మంచిచేసేవారికి మద్ధతు ఇవ్వాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. పనిచేసే నాయకుడిని మోసంచేస్తే రాష్ట్రానికి, మీ బిడ్డల భవిష్యత్ కే నష్టమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేక తలవంచుకొని బతికారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే నిరుద్యోగ యువతకు తమ భవిష్యత్ పై నమ్మకం ఏర్పడిందన్నారు. వైసీపీ సానుభూతిపరులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

**ఎంపీ కృష్ణదేవరాయలు, ఐఏఎస్ కృష్ణతేజ సహకారం మరువలేనిది..**

నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు మంచి ఆలోచనలున్న గొప్ప నాయకుడన్న ప్రత్తిపాటి, అలాంటి నాయకుడు మనకు ఎంపీగా ఉండటం నిజంగా ప్రజలకు మంచిదన్నారు. దురాలోచన కలిగిన నాయకులు దోచుకుందామనుకునేవారితో ఎంత నష్టపోయామో ఇప్పటికైనా ప్రజలు ఆలోచించకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐఏఎస్ కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్  కందుల రమణ, సొసైటీ ఛైర్మన్లు నల్లమోతు హరిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు వీర రెడ్డి , అంబటి సొంబాబు, మద్దుమలా రవి, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, జాన్ పాల్, గాలి బుచ్చయ్య , లీలా కృష్ణ, డైరెక్టర్ పూర్ణే హనుమంతరావు, యమర్తి ధర్మారావు, కోడె మణి, బొప్పుడి చంద్ర, గంజి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురం సింగల్ విండో ఛైర్మన్ బాధ్యతల స్వీకారం నేడు.

కుప్పం,ఆగస్టు 03   కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల సింగల్ విండో (పిఎసిఎస్) ఛైర్మన్గా ఎస్ గోపాల్ నేడు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యాలయంలో జరిగే ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ ఛైర్మన్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు మరియు మండలంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని గోపాల్ పిలుపునిచ్చారు. శాంతిపురం కోపరేటివ్ బ్యాంక్ ఆవరణలో ఉదయం 9:30 గంటలకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

ఐరాల  ఆగస్టు 03

ఐరాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, క్యాన్సర్ స్క్రీనింగ్  శిబిరానికి విశేష స్పందన లభించిందని అధ్యక్షులు సీతాపతి నాయుడు తెలియజేశారు.   ఈ వైద్య శిబిరాన్ని బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నరిగన్నగారి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి ద్వారా జరిగిన వైద్య శిబిరంలో ఔట్ పేషెంట్లుగా  246 మంది రోగులు నమోదయ్యారు. వీరిలో 46 మందిని  కంటి ఆపరేషనకు  ఎంపిక చేసి 25 మందికి కంటి అద్దాలను  అందజేశారు. అలాగే బెంగళూరు శంకర క్యాన్సర్ ఆసుపత్రి వారు పాల్గొన్న వైద్య శిబిరంలో 153 మంది క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోగా ఎవరికీ వ్యాధి నిర్ధారణ కాలేదు. ఈ కార్యక్రమంలో  క్యాంపు ఇన్చార్జి గౌరీ శంకర్ వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ భావన, డాక్టర్ రవళి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఐరాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి, జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల సిబ్బందికి, ఎన్.సి.సి విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం  సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## వాలిబాల్ కిట్ వితరణ...

### చెడు అలవాటులు వద్దు ఆటలే ముద్దు.... తులసి.

మనుబోలు. 3.8.2025(  పెద్దలు, మాజీ మంత్రివర్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న ఆవుల తులసి రామ్ యాదవ్ స్టేట్ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ జట్లకొండూరు పంచాయతీ లలోని యువతకు తన సొంతంగ వాలీబాల్ కిట్ ఇవ్వడం జరిగింది, యువత ఇప్పటి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు అని, కాళీ టైం లో చెడు అలవాట్లకు పాల్పడకుండ గ్రామంలో యువత వారికీ నచ్చిన క్రీడలు ఆడడం వళ్ళ యువత అంత కలిసి కట్టుగ ఉంటారని తెలియచేయడం జరిగింది, జట్లకొండూరు పంచాయతీ లో యువతకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని, వారి ఎదుగుదలకు అన్ని విధాలుగా సహకరిస్తాను అని ఆవుల తులసి యాదవ్ తెలియచేయడం జరిగింది, రానున్న రోజులో మంచి, చెడు తెలుసుని, గ్రామంలో యువత కీలకంగ అన్ని విభాగలలో పని చేయాలనీ తెలియచేయడం జరిగింది,పై కార్యక్రమం లో స్కూల్ కమిటీ మెంబర్ కట్టుమూరి శ్రీనివాసులు, జట్లకొండూరు పంచాయితీ యువత పాల్గొన్నారు




## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే నిర్బంధాలా?-సిపిఐ

బి కొత్తకోట ఆగస్టు:3

సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 6వ మహాసభ బి.కొత్తకోటలో పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ జరిగినది.ఈ యొక్క మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ రైతుల భూములను కొల్లగొట్టడమే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసేస్తున్నారని కార్మికులకు కనీస హక్కులు లేకుండా ప్రజాస్వామ్యం లేకుండా నియంతృత్వ పాలన సాగిస్తున్నదని రైతుల ఆత్మహత్యలు లేకుండా ఉండాలన్నా  కార్మికులు న్యాయం చేయాలన్నా ఎర్రజెండా నాయకత్వాన జరిగే ప్రజా పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.దళితులపైన మహిళలపై మైనార్టీల పైన జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే ఉద్యమాన్ని నడపాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యుత్  ఛార్జీలు పెంచడం స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాలపై పోరాటాలకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. కృష్ణప్ప,ఎం.సాంబశివ, పి.మురళి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,డిహెచ్ పియస్ జిల్లా అధ్యక్షులు హరికుమార్,కే. అంజనప్ప,ఎస్.బషీర్ ఖాన్,జి.రఘునాథ్,ఎం. అష్రఫ్ అలీ,ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.సలీంభాష,బి.వేణుగోపాల్ రెడ్డి,నిజాముద్దీన్,అమరావతి,పి.నారాయణస్వామి, హెచ్.షమీముల్లా,మల్లికార్జున,చౌడప్ప,గంగులప్ప, హబీబ్,మనోహర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




## నిత్య అన్నదానముకు వంశీ రామకృష్ణ 51,116 రూపాయలు విరాళం

శ్రీకాళహస్తి ఆగస్టు 03  శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానమ్మకు  కాకినాడ జిల్లా చేబ్రోలు వాస్తవ్యులు వంశీ రామకృష్ణ రూ.51,116, రూపాయలులు విరాళంగా అందజేశారు, అనంతరం విరాళ దాతకు ఆలయ అధికారులు స్వామి, అమ్మవారు దర్శన ఏర్పాటు చేసి, స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో ఎస్ఐ నాగబాబు ఆధ్వర్యంలో కార్టన్ అండ్ సెర్చ్



కోట ఆగస్టు 3

మండల కేంద్రమైన వాకాడులో ఎస్ఐ నాగబాబు ఆధ్వర్యంలో కార్టెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేనిద్విచక్రవాహనాలు ఏడింటిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు పోలీస్ సిబ్బందితోపాటుచిట్టమూరు ఎస్సై చిన్న బలరామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగళ్లలో హ్యూమన్ రైట్స్ నూతన కమిటీ ఏర్పాటు

బి.కొత్తకోట ఆగస్టు: 3(

అన్నమయ్య జిల్లా తంబళ్లపల తాలూకా కురబలకోట మండలం అంగళ్లు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు కావాడి రవీంద్ర అధ్యక్షతన హ్యూమన్ రైట్స్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి స్వప్న మరియు జిల్లా కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు. కురబలకోట మండల అధ్యక్షులుగా కే కరుణాకర్ రెడ్డి ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మైనార్టీ విభాగం ఎస్ షామీర్ భాషను మరియు జిల్లా అధ్యక్షులుగా మైనార్టీ అధ్యక్షులుగా ఎస్ రహీం భాష మరియు జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ గా ఆవుల రవి జిల్లా స్టూడెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి పాల్నిఖిల్ సన్ కురబలకోట కార్మిక మండల అధ్యక్షులు జి రాజశేఖర్ మహిళా మండల అధ్యక్షురాలు కే భారతి మహిళా జిల్లా అధ్యక్షురాలు కురబలకోట మండల ప్రధాన కార్యదర్శి కే మణికంఠ జిల్లా స్టూడెంట్ కార్యదర్శి వి ధ్రువని ఎన్నుకోవడం జరిగింది.ప్రజలకు న్యాయపరమైనటువంటి సమస్యల పైన ప్రజా హక్కుల పైన స్టూడెంట్ విభాగ హక్కుల పైన పోరాటమే ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం అని మానవ హక్కులకు భంగం కలిగించిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.